సాక్షి
డా. బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ
ఆదివారం । 30 । జూలై । 2023



నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళం

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు వేమగిరికి చెందిన నూరపురెడ్డి జానకిరామయ్య శనివారం రూ.లక్ష విరాళంగా అందజేశారు.



డెల్టాలకు నీరు విడుదల

ధవళేశ్వరం: బ్యారేజి నుంచి శనివారం తూర్పు డెల్టాకు 2,600, మధ్య డెల్టాకు 1500, పశ్చిమ డెల్టాకు 3,000 క్యూసెక్కుల నీటిని వదిలారు.

విరాళం అందజేత



అన్నవరం: సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి మంథా రాంబాబు దంపతులు(ఖరగ్‌పూర్) రూ.2 లక్షల విరాళాన్ని శనివారం రిసెప్షన్ సూపరింటెండెంట్ కాపారపు శివకు అందజేశారు.

న్యూస్‌రీల్

కోరంగి పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ తనిఖీ



కోరంగి పోలీస్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్

తాళ్లరేవు: కోరంగి పోలీస్ స్టేషన్‌లో శనివారం కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ వార్షిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్ పరిధిలో పెండింగ్ కేసుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. స్టేషన్‌లో సీసీ కెమేరాల పనితీరు, రికార్డుల నిర్వహణను పరిశీలించారు. దత్తత గ్రామాలు, రాత్రి వేళల్లో పోలీసుల గస్తీ తదితర వాటిపై పలు సూచనలు చేశారు. ఫిర్యాదు దారులతో పోలీసు సిబ్బంది మర్యాద పూర్వకంగా మాట్లాడాలని, వారధి కార్యక్రమం ద్వారా ప్రజలకు దగ్గరై ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను సమర్థంగా అమలు చేయాలన్నారు. స్టేషన్ పరిధిలో క్రైమ్ రేటును తగ్గించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఎస్సైకు తెలిపారు. కార్యక్రమంలో కాకినాడ సబ్ డివిజనల్ పోలీసు అధికారి పి.మురళీకృష్ణారెడ్డి, సీఐ కె.శ్రీనివాస్, కోరంగి ఎస్సై శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్టీసీ డీజిల్ మెకానిక్ అప్రంటిస్ షిప్‌కు దరఖాస్తులు

రావులపాలెం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రావులపాలెం డిపోలో డీజిల్ మెకానిక్ అప్రంటిస్ షిప్‌కు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు డిపో మేనేజర్ కేడీఎంఎస్ కుమార్ శనివారం తెలిపారు. ఐటీఐ (డీజిల్ మెకానిక్) ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఆర్టీసీలో అప్రంటిస్ షిప్‌కు అర్హులన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆగస్టు ఒకటో తేదీ నుంచి 15వ తేదీలోపు ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం సర్టిఫికెట్ల వెరిఫికేషన్, ఇంటర్వ్యూ, ట్రైనింగ్ కోసం కోనసీమ జిల్లాకు చెందిన వారు ఆగస్టు 18న విజయనగరం వెళ్లాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు కార్యాలయ పని వేళల్లో 08922–294906కు ఫోన్ చేయాలని డీఎం తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రత్నగిరికి పోటెత్తిన భక్తులు



సత్యదేవుని వ్రతాలాచరిస్తున్న భక్తులు

అన్నవరం: రత్నగిరిపై సత్యదేవుని ఆలయం శనివారం వేలాదిగా తరలివచ్చిన భక్తులతో కిటకిట లాడింది. అధిక శ్రావణ శుద్ధ ఏకాదశిని పురస్కరించుకుని ఉదయం నుంచి భారీగా భక్తులు తరలి వచ్చారు. ఆలయప్రాంగణం, వ్రత మండపాలు, క్యూ లైన్లు, స్వామివారి ఆలయం భక్తులతో నిండిపోయాయి. సుమారు 40 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించినట్టు అధికారులు తెలిపారు. సత్యదేవుడిని దర్శించిన భక్తులు సప్తగోకులంలో గోవులకు ప్రదక్షిణ చేశారు. రావిచెట్టు వద్ద జ్యోతులు వెలిగించి పూజలు చేశారు. స్వామివారి వ్రతాలు 3 వేలు జరిగాయి. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.40 లక్షల ఆదాయం సమకూరింది. ఐదు వేల మంది భక్తులకు నిత్యాన్నదాన పథకంలో భోజన సౌకర్యం కల్పించారు. దేవస్థానం చైర్మన్ ఐవీ రోహిత్, ఈఓ చంద్రశేఖర్ అజాద్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అధిక శ్రావణ శుద్ధ ఏకాదశి సందర్భంగా శనివారం రత్నగిరివాసుడు సత్యదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఏడు గంటలకు స్వర్ణపుష్పార్చన, తొమ్మిది గంటలకు సహస్ర తులసిదళార్చన నిర్వహించారు. నీరాజనమంత్ర పుష్పాలు సమర్పించి స్వామికి ప్రసాదాలు నివేదించారు.

పి.గన్నవరం అక్విడెక్ట్ వద్ద వరద ఉధృతి



ఉగ్రమైనది

- లంకలపై విరుచుకుపడ్డ గోదావరి
- ధవళేశ్వరం వద్ద కొనసాగుతున్న రెండో ప్రమాద హెచ్చరిక
- ఇళ్లు, రోడ్లు, కాజ్‌వేలను చుట్టుముట్టిన వరదనీరు
- ప్రభుత్వ సహాయక చర్యలు ముమ్మరం
- బాధితులకు నిత్యావసరాల పంపిణీ



రావులపాలెం లంకలో వరదనీటిలో అరటి తోటలు



సఖినేటిపల్లి: టేకిశెట్టిపాలెం ఏటిగట్టు వద్ద పడవలపై ప్రయాణం



అయినవిల్లి: ముక్తేశ్వరం- అయినవిల్లిలంక వెదురుబిడెం కాజ్‌వే వద్ద ఉధృతంగా వరద నీరు

సాక్షి అమలాపురం: గోదారి ఉగ్రరూపం దాల్చింది.. లంక వాసులను హడలెత్తిస్తోంది.. ప్రధాన నదీ పాయలతో పాటు లంక గ్రామాల్లోని చిన్న పాయల్లో సైతం నీరు సుడులు తిరుగుతూ ప్రవహిస్తోంది. రోడ్లు.. కాజ్‌వేలను ముంచెత్తిన వరద ఇళ్ల చుట్టూ చేరింది. గోదావరి మధ్య ఉన్న లంక గ్రామాలతో పాటు ఏటిగట్లను ఆనుకుని ఉన్న లంకల్లో సైతం వరద నీరు చేరడంతో స్థానికులు రాకపోకలకు పడవలను ఆశ్రయిస్తున్నారు. మరోవైపు వరద సహాయక చర్యలను ప్రభుత్వం ముమ్మరం చేసింది. అధికారులు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు ముంపు ప్రాంత వాసులను ముందు జాగ్రత్త చర్యగా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కోనసీమ జిల్లాలోని లంకల్లో శుక్రవారం కన్నా శనివారం రెండు అడుగుల మేర వరద ఉధృతి పెరిగింది. లంక గ్రామాల్లో ఆదివారం మరింత పెరిగే అవకాశముంది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద రాత్రి పది గంటలకు 14,94,850 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఇక్కడ రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. ఎగువన భద్రాచలం, పోలవరం, ధవళేశ్వరం వద్ద వరద పెరుగుతుండడంతో ఆ ప్రభావం జిల్లాపై పడింది. పి.గన్నవరం, ముమ్మిడివరం, అయినవిల్లి, మామిడికుదురు, సఖినేటిపల్లి మండలాల్లో వరద ప్రభావం అధికంగా ఉంది. ఆత్రేయపురం, ఆలమూరు, కె.గంగవరం, కపిలేశ్వరపురం, అల్లవరం, సఖినేటిపల్లి, రాజోలు, మలికిపురం మండలాల్లో లంకలను నీరు చుట్టుముట్టింది. లంక గ్రామాల్లో పండే అరటి, కంద, పసుపు, కూరగాయల పాలాల్లోకి వరద నీరు చేరడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వరదతో సఖినేటిపల్లి మండలం అప్పనరామునిలంక, టేకిశెట్టిపాలెం గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. డెల్టాలో మురుగునీటి కాలువల ద్వారా ముంపు నీరు గోదావరి నదీపాయలలోకి దిగే అవకాశం లేకుండా పోయింది. బండారులంక ఎగుక కౌశిక పోటెత్తింది. గట్లు దాటి నీరు తోటల్లోకి చేరింది.

పునరావాస చర్యలు ముమ్మరం

వరద ముంపు బాధితులకు పునరావాసం కల్పించేందుకు జిల్లా యంత్రాంగం నడుం బిగించింది. జిల్లా వ్యాప్తంగా 71 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించగా ఇప్పటికే 19 కేంద్రాలను తెరిచారు. సురక్షిత ప్రాంతాలకు వచ్చిన వారితో పాటు ఇళ్ల వద్దనే ఉంటున్న వారికి సుమారు 3,900 భోజన ప్యాకెట్లు, మంచినీరు అందజేసింది. బాధితులు ఇబ్బంది పడకుండా మామిడికుదురు మండలం బి.దొడ్డవరం, అప్పనపల్లి, పెదపట్నంలంక గ్రామాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. లంక గ్రామాల్లోనే వైద్య శిబిరాలు నిర్వహించి మందులు అందజేస్తున్నారు. పి.గన్నవరం మండలం ఊడిమూడిలంక వద్ద ఉన్న చెంచు కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అధికారులు అందజేశారు. అల్లవరం మండలం బోడసకుర్రు పల్లిపాలెంలో పునరావాస కేంద్రంలో బాధితులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పరామర్శించి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. వారి కోసం తయారు చేసిన భోజనాన్ని పరిశీలించారు. జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు మామిడికుదురు, అయినవిల్లి మండలాల్లో పర్యటించారు. అప్పనపల్లి వద్ద వరద పరిస్థితిని కలెక్టర్ హిమాన్షు శుక్లా పరిశీలించారు.

జిల్లాలో వరద పరిస్థితి ఇలా..

ప్రభావిత గ్రామాలు	:	19
శివారు గ్రామాలు	:	24
సురక్షిత ప్రాంతాలకు వెళ్లిన ప్రజలు	:	2,210
ఏర్పాటు చేయనున్న పునరావాస కేంద్రాలు	:	71
ప్రారంభమైనవి	:	19
అందించిన భోజన ప్యాకెట్లు	:	3,900
మంచినీటి ప్యాకెట్లు	:	8 వేలు
మంచినీటి టిన్నులు (20 లీటర్లు)	:	80
వైద్య బృందాలు	:	33
ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు	:	05
నీట మునిగిన పంటలు (హెక్టార్లు)	:	542
ఉద్యాన పంటలు (హెక్టార్లు)	:	378.7



అల్లవరం: వరద ముంపులో చిక్కుకున్న బోడసకుర్రు మత్స్యకార కాలనీని పరిశీలిస్తున్న మంత్రి విశ్వరూప్



పి.గన్నవరం: ఊడిమూడిలంకలో బాధితులకు నిత్యావసరాలు అందిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా



కె.గంగవరం: కోటిపల్లి మత్స్యకార కాలనీలో వరద పరిస్థితిని పరిశీలిస్తున్న మంత్రి వేణుగోపాలకృష్ణ

రేపు పాఠశాలలకు సెలవు

ముంపు ప్రభావిత ప్రాంతాల్లోని 30 పాఠశాలలకు సోమవారం సెలవు ప్రకటించారు. వరద ప్రభావం అధికంగా ఉన్న అయినవిల్లి, అల్లవరం, మామిడికుదురు, ముమ్మిడివరం, రాజోలు, కె.గంగవరం, సఖినేటిపల్లి, పి.గన్నవరం మండలాల్లో ముంపు బారిన పడిన లంక గ్రామాల్లో పాఠశాలలకు ముందస్తు జాగ్రత్తలలో భాగంగా సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు.

నిండుశోకంతో మొహర్రం



నగరం గ్రామంలో పీర్లు, గుమ్మటాల ఊరేగింపు

మామిడికుదురు: ముస్లింల ఆరాధ్య దైవం హజరత్ ఇమామ్ హుస్సేన్, అతని పరివారం అమరత్వం పొందిన రోజు (షహదత్)ను పురస్కరించుకుని జిల్లాలో మొహర్రంను శనివారం నిండు శోకంతో జరుపుకొన్నారు. మామిడికుదురు, నగరం గ్రామాల్లోని సుమారు 40 పంజాల నుంచి పీర్లు, గుమ్మటాలను తీసి గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ఇరాక్‌లోని పవిత్ర కర్బలా పుణ్యభూమిలో జరిగిన యుద్ధ సంఘటనలను మత ప్రబోధకుడు సయ్యద్ మహ్మద్ అలీ జాఫర్ భక్తులకు వివరించారు. మసీదులో అమరవీరుల పేరిట ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నగరంలోని మంజిలే కర్బలా వద్ద రక్తం చిందిస్తూ మాతం నిర్వహించారు. పెద పంజీషాలో షహదత్ మజ్లిస్ ఆలపించారు. నగరంలోని చెరువులో పీర్లను శాంతింపచేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ముస్లింలు నల్లని దుస్తులు ధరించి మొహర్రం సంతాప కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అంజుమనే హుస్సేనీ సంఘం ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాట్లు చేశారు.

ఏటిగట్ల పటిష్టతకు రూ.46.36 కోట్లతో ప్రతిపాదన



ఎల్.గన్నవరంలో బలహీనంగా ఉన్న ఏటిగట్టును పరిశీలిస్తున్న ఇరిగేషన్ అధికారులు

పి.గన్నవరం: వశిష్ఠ ఎడమ, వైనతేయ కుడి ఏటిగట్లపై బలహీనంగా ఉన్న ఏటిగట్లను రూ.46.36 కోట్లతో పటిష్ఠం చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు హెడ్‌వర్క్స్ ఈఈ ఆర్.కాశీ విశ్వేశ్వరరావు తెలిపారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశాలతో ఎల్.గన్నవరంలో బలహీనంగా ఉన్న ఏటిగట్టును ఆయన శనివారం డీఈఈ గంగుమళ్ల శ్రీనివాస్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఈ విలేకరులతో మాట్లాడారు. ఎల్.గన్నవరం, రాజోలు, మానేపల్లి, నాగుల్లంక గ్రామాల్లోని పలు ప్రాంతాల్లో ఏటిగట్లు బలహీనంగా ఉన్నట్లు గుర్తించామన్నారు. వాటిని పటిష్ఠ పరచడంతో పాటు, గతంలో మొండెపులంక లాకు వద్ద గండి పడిన ప్రాంతంలో 100 మీటర్ల మేర ఏటిగట్టుకు రక్షణ గోడ నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపామని వివరించారు. ఏఈ టీవీఎల్ఎస్ మూర్తి, సర్పంచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే వరదల నాటికి ఊడిమూడిలంక వంతెన

ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు



జి.పెదపూడిలో వరద ఉధృతిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు

పి.గన్నవరం: వశిష్ఠ నదీపాయపై ఊడిమూడిలంక, జి.పెదపూడిలంక గ్రామాల ప్రజల కోసం రూ.49.50 కోట్లతో చేపట్టిన వంతెన నిర్మాణాన్ని వచ్చే వరదల సీజన్‌లోగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు తెలిపారు. ఈ పనులలో భాగంగా ఇప్పటికే ప్రధాన పంట కాలువపై వంతెన పూర్తవుతుందని తెలిపారు. శనివారం ఆయన జి.పెదపూడి, కె.ఏనుగుపల్లి గ్రామాల్లో వరద ముంపు ప్రాంతాలను పరిశీలించి, ప్రజలతో మాట్లాడారు. ఊడిమూడిలంక వంతెన నిర్మాణంతో నాలుగు లంక గ్రామాల ప్రజల దశాబ్దాల నాటి కల నెరవేరుతుందని చిట్టిబాబు తెలిపారు. వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, పునరావాస కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆనందరూపా గోవిందా..



కిక్కిరిసిన వాడపల్లి క్షేత్రం



ప్రత్యేక అలంకరణలో వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి

ఆత్రేయపురం: కోనసీమ తిరుపతిగా ఖ్యాతికెక్కిన వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామివారి దేవస్థానం శనివారం గోవింద నామస్మరణతో మార్మోగింది. రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 40 వేల మంది భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. వివిధ గ్రామాల నుంచి కాలి నడకన, అలాగే ఏడు శనివారాల నోము ఆచరిస్తున్న భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అర్చకులు ఉదయం సుప్రభాత సేవ, నీరాజన మంత్రపుష్పం, పుణ్యాహవచనం తదితర పూజలు చేశారు. స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం ఆలయం వద్ద భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఆలయానికి వివిధ సేవల ద్వారా ఈ ఒక్కరోజే రూ.30,38,694 ఆదాయం సమకూరిందని ఆలయ కమిటీ చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఈఓ ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు. ఆలయం వద్ద ట్రాఫిక్ ఎక్కువ కావడంతో ఎస్సై కిరణ్‌కుమార్ పోలీసు బందోబస్తు నిర్వహించారు.

తెలుగు సాహిత్య జ్ఞాన శిఖరం డాక్టర్ సినారె



డాక్టర్ సి.నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు, కవులు

అమలాపురం టౌన్: తెలుగు సాహితీ రంగంలో కవి డాక్టర్ సి.నారాయణరెడ్డి (సినారె) సాహిత్య జ్ఞాన శిఖరాన్ని అధిరోహించారని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు అన్నారు. స్థానిక హైస్కూల్ సెంటర్‌లో శనివారం జిల్లా శ్రీశ్రీ కళావేదిక, కోనసీమ రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ సి.నారాయణరెడ్డి 92వ జయంతి సభ జరిగింది. దీనికి ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు ముఖ్య అతిథిగా హాజరై నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోనసీమ రచయితల సంఘ అధ్యక్షుడు, కవి బీవీవీ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో శ్రీశ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు, కవి నల్లా నరసింహమూర్తి కూడా ప్రసంగించారు. డాక్టర్ నారాయణరెడ్డి అందించిన సాహితీ సేవలను వివరించారు. పీఎఫ్ విశ్రాంత అసిస్టెంట్ కమిషనర్ అద్దంకి అమరేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు కుడుపూడి త్రినాథ్, చిక్కాల రవిశంకర్, యనమదల కరుణాకర్, రాయుడు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...



డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 70133 34629 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
రామచంద్రాపురం	రూ. 570/-	గన్నవరం	రూ. 580/-
మండపేట	రూ. 600/-	కొత్తపేట	రూ. 880/-
అమలాపురం	రూ. 1,025/-	ముమ్మిడివరం	రూ. 635/-
రాజోలు	రూ. 530/-		

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

జార్జియా నుంచి ఆలమూరుకు వైద్య విద్యార్థి మృతదేహం


సిడిగం హేమంత్ అశ్విన్ ఆకాష్ (ఫైల్)

ఆలమూరు: జార్జియా దేశంలో ఈ నెల 16న అదృశ్యమైన వైద్య విద్యార్థి సిడిగం హేమంత్ అశ్విన్ ఆకాష్ (21) మృతి చెందాడు. అతని మృతదేహాన్ని స్వగ్రామమైన ఆలమూరుకు శనివారం తీసుకొచ్చి కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల అశ్రు నయనాల మధ్య అంత్యక్రియలు పూర్తి చేశారు. ఆ వివరాల్లోకి వెళ్తే.. ఆలమూరు పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేసి పి.గన్నవరం పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయిన సత్యనారాయణ (నాయుడు) మాత్రం స్థానిక రంగా సెంటర్‌లో నివాసం ఉంటున్నారు. ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న తన రెండో కుమారుడైన హేమంత్‌ను 2022లో హైదరాబాద్‌కు చెందిన వీసోర్స్ కన్సల్టెన్సీ ద్వారా జార్జియా దేశంలోని ఇల్లియా స్టేట్ గవర్నమెంట్ మెడికల్ యూనివర్సిటీలో ఎంబీబీఎస్ చదివేందుకు చేర్పించారు. అప్పటి నుంచి కన్సల్టెన్సీ ఏర్పాటు చేసిన హాస్టల్‌లో ఉంటూ చదువుకుని సెలవులపై తరచూ స్వగ్రామం ఆలమూరుకు హేమంత్ వస్తుండేవాడు. ఈ నెల 16న తన స్నేహితులతో కలసి ఆ దేశంలో బీచ్ వద్దకు స్నానానికి వెళ్లాడు. అదే సమయంలో ఎగిసి పడిన కెరటాల్లో ముగ్గురు విద్యార్థులు చిక్కుకున్నారు. తీరానికి దగ్గరగా ఉన్న తన స్నేహితులిద్దరిని స్థానికులు రక్షించగా, హేమంత్‌ను రక్షించడానికి అవకాశం లేకుండా పోయింది. మూడు రోజుల అనంతరం హేమంత్ మృతదేహం లభించింది. విదేశ మంత్రిత్వశాఖ, వీసోర్స్ కన్సల్టెన్సీ సహకారంతో హేమంత్ మృతదేహాన్ని శుక్రవారం దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. అక్కడి నుంచి ఆలమూరుకు తరలించారు.

ఆరేళ్ల చిన్నారి అదృశ్యం

నిమిషాల్లోనే కనుగొన్న పోలీసులు


శ్రీదేవిని ఎత్తుకుని తీసుకు వస్తున్న జగ్గంపేట ఎస్సై విద్యాసాగర్

జగ్గంపేట: ఆరేళ్ల చిన్నారి అదృశ్యం కాగా నిమిషాల వ్యవధిలో పోలీసులు ఆచూకీ కనుగొని తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. జగ్గంపేట ఎస్సై విద్యాసాగర్ కథనం.. స్థానిక పద్మనాభనగర్ కాలనీకి చెందిన రేష్మిత శ్రీదేవి (6) ఆడుకుంటూ దారితప్పి కాలనీకి దూరంగా రెండు కిలోమీటర్లు నడిచి వెళ్లిపోయింది. ఈ విషయాన్ని ఎవరూ గమనించలేదు. ఆమె కనిపించకపోవడంతో కంగారు పడిన పాప బాబాయి గంగాధర్ 100 నంబర్‌కు ఫోన్ చేశారు. దీంతో జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ జగ్గంపేట పోలీసులను అప్రమత్తం చేశారు. వెంటనే ఎస్సై విద్యాసాగర్ తన సిబ్బందితో రంగంలోకి దిగి కాలనీ మొత్తం జల్లెడ పట్టి పాప ఆచూకీ తెలుసుకున్నారు. ఆమెను తీసుకువచ్చి తల్లిదండ్రులు తోట రామారావు, సిరిమతికి అప్పగించారు. వర్షాకాలం నేపథ్యంలో చిన్నారుల విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎస్సై సూచించారు. విద్యుత్తు స్తంభాలు, నీటిగుంటలు ఉన్న ప్రాంతాలకు పిల్లలు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.

ప్రకటన

[illegible] కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్ [illegible] 12-1-40, [illegible] కాకినాడ. ఫోన్: 0884-2367503, సెల్: 98483 14081

శ్రీవారికి వెండి తులసీదళ హారం సమర్పణ

దేవరపల్లి: స్థానికంగా కొలువైన వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి రూ.1.60 లక్షల విలువైన వెండి తులసీదళ హారాన్ని మండలంలోని దుద్దుకూరుకు చెందిన ముళ్లపూడి సత్యనారాయణ, వెంకటరమణ దంపతులు శనివారం సమర్పించారు. దీనిని ఆలయ కమిటీ చైర్మన్ అంబటి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులకు అందజేశారు. దాత దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రసాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



ఏడు వారాల వెంకన్న

- ఆధ్యాత్మిక కేంద్రంగా వాడపల్లి
- భక్తులతో అలరారుతున్న క్షేత్రం
- సొంత విమానాల్లో వచ్చి శ్రీవారి దర్శనం


వాడపల్లి క్షేత్రంలో భక్తుల రద్దీ

ఆత్రేయపురం: గోవిందా హరి గోవిందా.. గోకుల నందన గోవిందా.. అంటూ బ్రహ్మాండ నాయకుడిని భక్తజనం మనసారా స్మరిస్తోంది. ఆ ఏడు వారాల స్వామిని భక్తిశ్రద్ధలతో పూజిస్తోంది. కోనసీమ తిరుపతిగా ఖ్యాతి పొందిన వాడపల్లి క్షేత్రం దినదిన ప్రవర్ధమానంగా విరాజిల్లుతోంది.. రోజు రోజుకూ పెరుగుతున్న భక్తుల రద్దీతో ఆధ్యాత్మిక కేంద్రంగా అలరారుతోంది. శ్రీదేవి, భూదేవి సమేతంగా కొలువు దీరిన వేంకటేశ్వరుని క్షేత్రం అభివృద్ధిలో ప్రత్యేకతను చాటుతోంది. ఏడు వారాలూ వాడపల్లి వెంకన్నను దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల విశ్వాసం. అందుకే జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రతి శనివారం వేలాదిగా భక్తజనం తరలివస్తోంది. ప్రతి వారం సుమారు 30 వేల నుంచి 50 వేల మంది వరకూ వాడపల్లి వెంకన్నను దర్శించుకుంటున్నారు. స్వామివారి కల్యాణోత్సవాల వేళ లక్షకు పైగా భక్తులు వస్తున్నారు.

అప్పట్లో అలా.. నేడు మురిసేలా

దశాబ్ద కాలం కిందట వాడపల్లి క్షేత్రానికి భక్తుల రద్దీ అంతగా ఉండేది కాదు. ఏడువారాల నోము ఆచరించే భక్తులు ఆలయం లోపలే ప్రదక్షిణలు చేసేవారు. ప్రస్తుతం భక్తుల రద్దీ పెరగడంతో ఆలయాన్ని విస్తరించి, బయట భక్తులు ఏడు సార్లు ప్రదక్షిణలు చేసే సౌకర్యం కల్పించారు. అప్పట్లో శనివారాలు సుమారు 4 వేల మంది భక్తులకు అన్నప్రసాదాన్ని ఆలయం పరిసరాల్లో పెట్టేవారు. ప్రస్తుతం రూ.5.50 కోట్లతో నిత్యాన్నదాన సత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పుడు సుమారు 20 వేల మందికి అన్న ప్రసాదాన్ని ఆ సత్రం వద్ద వడ్డిస్తున్నారు. మామూలు రోజుల్లో 2 వేల నుంచి 5 వేల మంది వరకూ ప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ అన్న ప్రసాదాన్ని అందిస్తున్నారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల వాహనాల కోసం భారీగా పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. ఇది శనివారాలు కిక్కిరిసి ఉంటోంది. అంతేకాకుండా ఆలయానికి సరికొత్త రూపును తెచ్చారు. పదేళ్ల కిందట ఏడాదికి రూ.లక్షల్లో ఉన్న ఆదాయం నేడు రూ.13 కోట్లకు చేరింది. కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఈఓ ముదునూరి సత్యనారాయణ రాజుతో పాటు కమిటీ సభ్యుల సహకారంతో దేవస్థానం అభివృద్ధిలో ముందంజలో నిలుస్తోంది. సుదూర ప్రాంతాల నుంచి భక్తులు సొంత విమానాల్లో మధురపూడి విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుంచి కారుల్లో వాడపల్లికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుంటున్నారు. గతంలో క్షేత్రానికి 20 బస్సులు తిరుగుతుండగా నేడు 124 బస్సుల వరకూ వస్తున్నాయి. ఇందులో పది ఆత్రేయపురం- రావులపాలెం సర్వీసులు.


విరాళం అందజేసిన అరబిందో ఫార్మా ఫౌండేషన్ నిర్వాహకులకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న అధికారులు (ఫైల్)

అభివృద్ధి దివ్యం

దేవస్థానం వద్ద వకులమాత అన్నప్రసాద భవనం రూ.5.50 కోట్లతో పూర్తి సౌకర్యాలతో రూపుదిద్దుకుంటోంది. ఇక్కడ ఒకేసారి 2,500 మంది భోజనం చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రాకార మండపాన్ని రూ.3.75 కోట్లతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నాయి. తిరుమల దేవస్థానం తరహాలో వెంకన్నకు తెప్పోత్సవం నిర్వహణకు రూ.2.50 కోట్లతో కోనేరును అభివృద్ధి చేయనున్నారు. వాడపల్లికి కాలినడకన వచ్చే భక్తుల విశ్రాంతికి, సామూహిక వివాహాలు, ఉపనయనాలు జరిపేందుకు వీలుగా రూ.2.60 కోట్లతో మూడంతస్తుల భవనాన్ని నిర్మించారు. రూ.65 లక్షలతో స్వామివారి శాశ్వత వార్షిక కల్యాణ వేదికను రావులపాలేనికి చెందిన కాంట్రాక్టర్లు నిర్మించారు. భక్తుల కోసం టాయిలెట్లను ఆలయ పరిసర ప్రాంతాల్లో బస్టాండ్ వద్ద నిర్మించారు. రూ.22 లక్షలతో గంటకు పది వేల లీటర్ల నీరు శుద్ధి చేసే వాటర్ ప్లాంట్ నిర్మించారు. వాహనాలు నిలిపేందుకు రూ.1.65 కోట్లతో పార్కింగ్ ప్రదేశాన్ని ఏర్పాటు చేశారు.

స్వామి సేవలో దాతలెందరో..

స్వామివారి సేవలో దాతలెందరో భాగస్వాములవుతున్నారు. ఇటీవల నిత్యాన్నదాన భవన నిర్మాణానికి హైదరాబాద్‌కు చెందిన అరబిందో ఫార్మా ఫౌండేషన్ నిర్వాహకులు రూ.40 లక్షలు, ఆత్రేయపురం వాసి హైదరాబాద్‌లో స్థిరపడిన పీఆర్ఆర్ డెవలపర్స్ కంపెనీ అధినేత పాతపాటి రామాంజనేయరాజు రూ.10 లక్షలు సమర్పించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలమూరుకు చెందిన బెంగళూరు, హైదరాబాద్‌లలో స్థిరపడిన మంతెన ఇన్‌ఫ్రాసోల్ అధినేత మంతెన శ్రీనివాసరాజు అన్నదాన భవనానికి రూ.50 లక్షలు, నిత్యాన్నదాన పథకానికి రూ.50 లక్షలు, శివాలయానికి రూ.18 లక్షలు ఇవ్వనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

ఎక్కడెక్కడి నుంచో..



వాడపల్లి క్షేత్రం విశిష్టత తెలుసుకుని ఎక్కడెక్కడి నుంచో భక్తులు వస్తున్నారు. రోజు రోజుకూ ఆలయానికి రద్దీ పెరుగుతోంది. ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి సహకారంతో దేవస్థానాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నాం. భక్తులు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాం.

–రుద్రరాజు రమేష్‌రాజు, ఆలయ కమిటీ చైర్మన్, వాడపల్లి

ఆదాయం పెరిగింది



నాలుగేళ్ల కిందట హుండీల ఆదాయం రూ.9 లక్షలు వచ్చేది. నేడు సుమారు రూ.60 లక్షల వరకూ వస్తోంది. దేవస్థానం అన్ని విభాగాల ద్వారా ఏటా రూ.13 కోట్ల మేర సమకూరుతోంది. ఆలయాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నాం. క్షేత్రంలో ఆధ్యాత్మికత వెల్లివిరిసేలా చర్యలు తీసుకుంటున్నాం.

–ముదునూరి సత్యనారాయణరాజు, ఆలయ ఈఓ

లేరా తాతా... నన్ను చూడు

- మనవడి మృతదేహం వద్ద ఓ వృద్ధుడి రోదన
- లారీ ఢీకొనడంతో యువకుడి మృతి


భరత్ ప్రేమ్‌కిశోర్ (ఫైల్)

గండేపల్లి: లేరా తాతా లే.. సరదాగా బయటకు వెళ్దాం కళ్లు తెరూ.. నిన్ను ఇలా చూడలేకపోతున్నాను.. అంటూ రోడ్డు ప్రమాదంలో గాయపడి స్పృహ లేకుండా పడిఉన్న మనవడి వద్ద ఓ వృద్ధుడి రోదన చూపరులను కంటతడి పెట్టించింది. మల్లేపల్లి శివారులో ఈ ఘటన జరిగింది. శనివారం లారీ ఢీకొనడంతో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మృతి చెందాడు. ఈ ఘటనతో నీలాద్రిరావుపేట, మల్లేపల్లి గ్రామాల్లో విషాదఛాయలు అలముకున్నాయి. గండేపల్లి ఎస్సై వై.గణేష్‌కుమార్ కథనం ప్రకారం.. నీలాద్రిరావుపేట గ్రామానికి చెందిన దండు లక్ష్మికి భరత్ ప్రేమ్‌కిశోర్ (15) ఏకైక సంతానం. కుమారుడిని ఆమె అల్లారుముద్దుగా చూసుకుంటోంది. లక్ష్మి భర్త రాంబాబు కొన్నేళ్ల కిందటే మృతి చెందాడు. దీంతో భరత్ ప్రేమ్‌కిశోర్ మల్లేపల్లిలోని తాత, అమ్మమ్మలైన సిద్దా రామకృష్ణ, గంగావతి వద్ద ఉంటూ తొమ్మిదో తరగతి చదువుకుంటున్నాడు. శుక్రవారం సాయంత్రం లక్ష్మి తన పుట్టిల్లు మల్లేపల్లికి వచ్చింది. శనివారం సెలవు కావడంతో ఉదయం తన కుమారుడితో పాటు నీలాద్రిరావుపేట వెళ్లేందుకు సిద్ధపడగా ఇంతలో బయటకు వెళ్లి వస్తానంటూ ప్రేమ్‌కిశోర్ వెళ్లాడు. మోటార్ సైకిల్‌పై గండేపల్లి వైపు వెళ్తున్న ఆ యువకుడిని మల్లేపల్లి శివారు కరుణకుమార్ దాబా వద్ద వెనుక నుంచి లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో యువకుడి తీవ్రంగా గాయపడి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుండగా, ఈ సమాచారం తెలియడంతో మృతుడి తల్లి, తాత అక్కడికి వచ్చారు. లేవరా కిశోర్ అంటూ తట్టి లేపుతున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది. వెంటనే గండేపల్లి 108 అంబులెన్స్‌లో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా రాజానగరం జీఎస్ఎల్ వద్దకు వచ్చేసరికి మృతి చెందాడు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. మృతుడి తాత రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హెచ్‌సీ జీఎస్ఎన్ మూర్తి తెలిపారు. లారీ ఢీకొని ఆపకుండా వెళ్లిపోయిందని, ఆచూకీ కోసం గాలిస్తున్నామన్నారు. ప్రమాద స్థలంలో భారీగా వాహనాలు నిలిచిపోవడంతో రోడ్డు సేఫ్టీ సిబ్బంది ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ప్రమాదంలో దెబ్బతిన్న మోటార్ సైకిల్‌ను పక్కకు తీయించారు.


మృతదేహం వద్ద రోదిస్తున్న అమ్మమ్మ, బంధువులు

ఆ కుటుంబానికి దిక్కెవరు..

ప్రేమ్‌కిశోర్ తల్లి లక్ష్మి నీలాద్రిరావుపేటలో ఆశగా పనిచేస్తుండేది. భర్త రాంబాబు మృతి చెందడంతో అప్పటి నుంచి మనోధైర్యంతో ఉంటూ కొడుకు ఆలనాపాలన చూసుకుంటుంది. ఇటీవల వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సచివాలయ ఏఎన్ఎంగా ఎంపికై విధులు నిర్వర్తిస్తుంది. ఆ కుటుంబంలో అనుకోని ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఇటీవల జగ్గంపేటలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో 9వ తరగతిలో ప్రేమ్‌కిశోర్ చేరాడు. బాగా చదువుకుని ప్రయోజకుడై, కుటుంబానికి ఆసరాగా నిలుస్తాడని అనుకున్న వారి ఆశలు తీరకుండానే ఇలా జరిగిందని మృతుడి మేనమామ లోవరాజు తెలిపారు.


ప్రమాద స్థలం వద్ద మనవడిని చూసి రోదిస్తున్న తాత రామకృష్ణ

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Automobiles

VEHICLE FOR SALE

■ స్కూల్ బస్సులు: 2014 మోడల్ ఐచర్, లేలాండ్ 42 సీట్స్, 2013 ఐచర్ 50 సీట్స్, 2012 టాటా 27 సీట్స్ స్కూల్ బస్సులు అమ్మకానికి కలవు. ✆ 99663 92627 / 91339 55550 [B-1515]

Education

■ VEDA Educational Consultancy : For B.E /B.Tech / B.Pharm / Pharm - D / B.B.A+ M.B.A / M.S Food Science, M.BA / M.Sc / M.A. / Ph.D Seats in AU Campus / Universities / Colleges. Ph: 93475 62708 [V-794575]

DISTANCE EDUCATION

■ టెన్త్, ఇంటర్ వన్ సిట్టింగ్ రెగ్యులర్ ఇంటర్‌లో ఫెయిలయిన వారికి కట్టుకునే అవకాశం. డిగ్రీ & పీజీ, సైన్స్ & ఆర్ట్స్, MBA, BLi.Sc. నాగార్జున, ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్శిటీల ఎగ్జామ్స్ అన్నీ మా కాకతీయ విద్యాసంస్థలలో జరుగును. 100% పాస్. అడ్మిషన్లు జరుగుచున్నవి. కాకినాడ దగ్గరలో గల గొల్లపాలెం, రాజమండ్రి, ఆత్రేయపురం. ఫోన్ : 99494 82757, 98495 82043 [V-2014]

Real Estate

FLAT FOR SALE

■ *** కాకినాడలో మెగా గేటెడ్ కమ్యూనిటీలో Sft. 3,800/-లకే 1,2,3,4 BHK Flats. 80% బ్యాంక్‌లోన్. ఆఫర్ కొద్దిరోజులు మాత్రమే. ✆ : 95152 55355; 99484 68074 [R-1199301]

■ రాజమండ్రిలో 5 ఎకరాల లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్స్‌లో ఎమినిటీస్, క్లబ్ హౌస్, కార్‌పార్కింగ్ ఫ్రీ ఆఫర్‌తో FLATS అమ్మకం. ఈ ఆఫర్ కొద్దిరోజులు మాత్రమే. ✆ : 81436 58554, 99519 53333 [R-6018]

■ రాజమండ్రి జె.ఎన్.రోడ్డు AKC కాలేజ్ రోడ్‌లో సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న కొత్త అపార్ట్‌మెంట్‌లో 3000 Sft, E/F, 4 BHK ఫ్లాట్ అన్ని సౌకర్యాలతో అమ్మకమునకు కలదు. సంప్ర : 98482 72317 [V-2017]

■ Hyd. LB Nagar, TKR Kaman, New 2BHK 1000Sft. 1st Floor, North Face, SBI Loan, 2 Entrances, Lift, Car Park, Ph: 8919467807 [H-3038]

■ Flat for Sale 1400sft, 3BHK, 4th Floor with lift, North - East facing. 1400Sq. Yards Plot for Sale in Yendada High Road facing near Petrol pump, Vizag.. If Intrested Call me. Cell : 80742 60778. [P-1210001]

HOUSE FOR SALE

■ రాజమండ్రి బొమ్మూరులో హైవేకు ఆనుకుని జీపీఆర్ రోడ్‌లో 150 చ॥గ॥ స్థలంలో నూతనంగా నిర్మించిన G+1, 2 షాపులు కమర్షియల్ బిల్డింగ్ అమ్మకం. ✆ : 62810 41205 [R-4648]

■ రాజమండ్రి కొందగుంటూరు మెయిన్‌రోడ్‌లో DTCP అప్రూవ్డ్ లే అవుట్, వెస్ట్ ఫేసింగ్ - 165 Sq. Yds. (2BHK) హౌస్ అమ్మకమునకు కలదు. ✆ : 81860 10434, 63004 52848 [R-6035]

■ కాకినాడ D. మార్ట్ దాటిన తర్వాత తూరంగి సూర్యనగర్‌లో వెస్ట్ ఫేసింగ్ 150 గజాలలో కొత్త బిల్డింగ్ అమ్మకం, మెయిన్ రోడ్, గ్లాస్ హౌస్ సెంటర్ దగ్గరలో కమర్షియల్ కాంప్లెక్స్‌లు అమ్మకం. ✆ : 95500 58067 [R-111]

■ RJY, కొంతమూరు ప్రకాశంనగర్ ఎంప్లాయిస్ కాలనీ, 4th బ్రిడ్జ్ రోడ్ దగ్గర N/F, N/W కార్నర్ 150 గ॥ 2BHK కార్ పార్కింగ్ గల ఇల్లు అమ్మకం. ఫోన్ : 98482 29450 H[V-2046]

LAND FOR SALE

■ రాజమండ్రి దగ్గరలో జి.ఎర్రపాలెం గ్రామంలో ద్వారపూడి వెళ్ళేదారిలో 2 ఎ. 80 సెంట్లు పొలం అమ్మబడును. పామాయిల్ తోట ఎదురుగా నర్సరి ప్రక్కన. సంప్ర: 9848717100. [C-785934]

SITE FOR SALE

■ Kakinada రామారావుపేట Union Bank ప్రక్కన Gowthami Apartment Block -I లో T3 (E/F) 2 BHK (Plinth Area 700 Sq.Ft) 47 Sq yds Undivided Share స్థలంతో అమ్మకంనకు కలదు. ✆ : 63013 57363, 63021 11844 [R-1842]

■ రాజమండ్రి – దివాన్ చెరువు హైవేకి దగ్గర్లో 250 చ॥గ॥లు దక్షిణ ఫేసింగ్ స్థలం అమ్మబడును. (గజం 11,000) సెల్: 8885559808, 8885499099. S[C-785907]

PLOT FOR SALE

■ కాకినాడ భావన్నారాయణ గుడివద్ద, రూరల్ చిట్టినగర్ డో.నెం.2-3-63/2, పిన్ 533 005 వద్ద 300 చం॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. ✆ : 83329 71327 [R-1199445]

■ RJY బొమ్మూరు జంక్షన్‌కు 6KM దూరంలో నెలకు 50 వేలు వరకు అద్దె వచ్చు 14000 SFT షెడ్డు 3000 గజాలు స్థలం అమ్మకంనకు కలదు. 9396660652. [C-785925]

■ రాజమండ్రి ఎయిర్ పోర్ట్‌కి 5 కి॥మీ॥ దూరంలో బుచ్చింపేట గ్రామంలో గజం కేవలం 3,500/- మాత్రమే. సంప్రదించండి: 90590 91156. [C-1216585]

■ రాజమండ్రి విమానాశ్రయం దగ్గర బూరుగుపూడి గ్రామంలో 251 చ॥గ॥ల స్థలము అందుబాటు ధరలో అమ్మకంనకు కలదు. సంప్ర: 9963141171. [C-785938]

■ కేవలం 7 లక్షలకే 25 సెంట్ల భూమి & 100 ఎర్ర చందనం మొక్కలతో స్టార్ట్ చేజి. 10 సం॥ తరువాత అధిక ఫలసాయం. మీ పిల్లల భవిష్యత్తుకు లాభదాయకమైన పెట్టుబడి. భవిష్యత్ ఆర్థిక అవసరాలకు భరోసా ఎర్రచందనం సాగు ఒక్కటే మార్గం. వాయిదా పద్ధతి కలదు ✆ 96031 84207, 96661 66407 [B-2371]

TO-LET

■ జగ్గంపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు ఎదురుగా హైవేకి దగ్గరలో తూర్పు ఫేసింగ్‌తో 1100 గజాల ఖాళీ స్థలం అద్దెకు కలదు. సంప్ర॥9440911309. [C-785926]

Services

BUSINESS OFFER



■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్ పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్: 9310515624, 8800496710 [DA-38443]

■ Software_Company_Franchise Less Investment & High Profit. www.wilcosolutions.com Ph: 9502650550. [WB-18788]

ASTROLOGY

■ ICAS ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్ వారిచే జ్యోతిష్యంలో డిప్లొమా కోర్సులు తేది.29-07-23 క్లాసులు ప్రారంభము. Ct : (1) గీతా విద్యాలయం, అమలాపురం, 94928 13554. (2) వెంకటేశ్వర నగర్ పార్క్ వద్ద రాజమండ్రి సెల్ : 99666 66659 – J. శ్రీనివాస్, www.icasindia.org [V- 7457]

Wanted

■ ప్రముఖ విద్యా సంస్థ కాకినాడ, శాంతినగర్ నందు Nursery to 2nd Class కి మదర్ టీచర్స్ మరియు 1st -10th Class వాళ్ళకి హిందీ బోధించుటకు హిందీ టీచర్స్ కావలెను. ✆: 95026 35557, 98852 51777 [R-110]

■ కాకినాడ ఇంట్లో ఉంటూ ఇంటిపని చేయుటకు 30–40 సం॥ ఆడ పనిమనిషి కావలెను. వసతి భోజనం. జీతం కలదు. సెల్ : 96038 18333. [R-1871]

■ ప్రముఖ బ్యాంకులలో కం॥ ఆపరేటర్స్, క్లర్క్స్, అటెండర్స్, ఆఫీస్ అసిస్టెంట్స్, అకౌంటెంట్స్, క్యాషియర్లు: 10th–డిగ్రీ, జీ: 25,000/- 9642252949 [G-7458]

■ మీ మొబైల్ ద్వారా మా కంపెనీ అడ్వర్టైజ్‌మెంట్ పంపుతూ వారం వారం అధిక ఆదాయం పొందండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221503]

■ గుంటూరు సమీపములో గల ఆఫీసులో ఉండి పనిచేయుటకు టైపింగ్, డ్రైవింగ్ చేయగల జూనియర్ లాయర్లు & కనీసం 10th చదివిన డ్రైవర్లు కావలెను. ✆ 7207007725 / 9666114383 [G-781708]

■ B.Sc.Nurse/GNM కావలెను. రిజిస్టర్ సర్టిఫికెట్ ఉండవలెను. సంప్రదించండి : నయన ఐ కేర్, శ్రీనగర్, భానుగుడి, కాకినాడ-3, ఇంటర్వ్యూ: 31-07-2023 (సోమవారం) మ॥ 12 గం॥ నుండి 4 గం॥ వరకు [R-15596]

■ కన్సల్టెన్సీ కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 12000-35000/-, ఫ్రీ రూమ్+ భోజనం. Hyd. ఫోన్ : 7995984445 [HA-452]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము, హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీవార్డెన్స్, ఆయాలు, వార్డ్ బాయ్స్, భార్యాభర్తలు డ్రైవర్స్ కావలెను. ఫోన్ : 9391036931, 9246585901 [HA-11711]

■ MS కంపెనీ నందు ఇంటి నుంచి పార్ట్‌టైమ్/ ఫుల్ టైమ్‌వర్క్ చేయుటకు టెలికాలర్స్ కావలెను. మేల్/ ఫీమేల్, Qly: 10th, జీతం: 16,000 -18,000, Ph: 9948969231, 8008860389 [HA-400]

■ శ్రీసాయిరాం హోమ్‌కేర్ Hydలో శ్రీమంతుల ఇండ్లలో ఇంటిపని వంటపని, వృద్ధులను, చిన్న పిల్లలను చూసు కొనుటకు స్త్రీ/పు.కావలెను. జీతం: 18000/- ఏజెంట్ కమీషన్ 7K. 96660 01826, 96660 01827 [H-189371]

■ ఈక్షణ హోమ్ హెల్త్‌కేర్‌లో పని చేయుటకు అనుభవం గల నర్సులు (ANM/GSM /B.Sc) & కేర్‌టేకర్స్ కావలెను. జీతం + PF + ఉచిత హాస్టల్ ✆ 73373 13349, 73373 13323 [B-366]

■ ప్రముఖ సంస్థకు మాయొక్క మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. 9398036623. [M-1221472]

■ Lab Technician : B.Sc., MLT/ MLT/ DMLT చదివిన వారు కావలెను. సంప్రదించండి: నయన ఐ కేర్, శ్రీనగర్, భానుగుడి, కాకినాడ-3, ఇంటర్వ్యూ : 31-07-2023 (సోమవారం) మ॥ 11గం॥ నుండి 4 గం॥వరకు [R-15595]

■ కడియం నందు నర్సరీలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్, సేల్స్‌గరల్స్ మరియు వాచ్‌మెన్ కావలెను. కంప్యూటర్ ఆపరేటర్స్‌కు డిగ్రీ కల్గియుండి కంప్యూటర్ నందు అనుభవం సేల్స్‌గరల్స్ కొరకు 10th పాస్, (or) ఇంటర్ అర్హత వాచ్‌మెన్‌కు చదవడం వ్రాయడం రావలెను. ✆ : 94403 18374 [R-1199446]

■ ఇంటర్ ఏనీ గ్రూప్ పాసైన వారికి 100% ఉద్యోగ అవకాశాలు గల జనరల్ నర్సింగ్ (GNM), DMLT, DOA (ఆప్తమాలజీ), డయాలసిస్ మొ॥ పారా మెడికల్ కోర్సుల్లో చేరినెను వెంటనే ఉద్యోగం పొందండి. కాకినాడ. ✆ : 98488 51528, 63054 71254 [R-92]

■ Urgent Requirement of experienced Marketing and Sales reps to promote educational products to schools for Telangana and AP. Good Pay offered. Contact : 9177979911, 9502842233, hr@scolaire.in [HA-1745]

■ కాకినాడ & జగ్గంపేట ప్రాంతానికి Staff కావాలి: 1. బ్రాంచ్ మేనేజర్ – 1, 2. ఫీల్డ్ ఆఫీసర్ – 2, & 3. జగ్గంపేట ఏరియాలో సెక్యూరిటీ ఆఫీసర్ – ఎక్స్ సర్వీస్ మెన్ – 1 అవసరం, సెక్యూరిటీ అనుభవం మరియు సెక్యూరిటీ గార్డ్స్ కావాలి. సెల్ : 7674925999, 9848127458 [WB-18974]

■ TV, WASHING MACHINE ఇనస్టాలేషన్ టెక్నీషియన్ / సర్వీస్ ఇంజనీర్స్ కావలెను. JEEVES కన్స్యూమర్ సర్వీస్ Pvt Ltd (Flipkart company) వారికి ప॥గో॥ జిల్లా ఏల్లూరు, చింతలపూడి, జగ్గారెడ్డి గూడెం, తాడేపల్లి గూడెం, నల్లజెర్ల, భీమవరం, నరసాపురం, పాలకొల్లు, నిడదవోలు, గోపాల పురం, పనిచేయుటకు అర్హత: ITI, డిప్లొమా (Freshers can also apply) కావలెను. జీతం + TA + DA + ఇన్సెంటివ్స్, Rs. 15000- 20000, సంప్ర. SBI వీధి ఇన్నీసు పేట, రాజమండ్రి. 8884950366, 9494649977. [C-785942]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్

నాలుగు లైన్లకు రూ.: 400/-
అదనపు లైనుకు రూ.: 90/-
GST 5% Extra

రీజినల్ సెంటర్లు - రాజమండ్రి - 9010224454, 9951602906, 9010120345, 9705754205
కాకినాడ - 90101 11140, 90109 67896, పిఠాపురం - 99516 02838,
తుని - 90109 67896, జగ్గంపేట - 99482 85589 యానాం - 90101 11140,
అమలాపురం-9705347414, 9705346456, 9848648081, 9010299082,
మండపేట: సెల్: 99516 02941, 08855-233559,
రామచంద్రపురం: సెల్: 99516 02936

సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం. ఫోన్స్: 0883-2483010